# రాగము- అనురాగము

## (రాగం- అనురాగం)

ఈ జంట పదానికి ఒక ప్రత్యేకత ఉంది. 'రాగం' అనగానే సంగీత పరంగా రాగం,తానం,పల్లవి త్రయంలో మొదటిది అనవచ్చు. రాగం అంటే వర్ణం లేదా రంగు అనే అర్ధం ఉంది. రాగం అంటే స్వభావ రీత్యా మాత్సర్యం అనే అర్ధం కూడా ఉంది. 'రాగం,ద్వేషం రంగులురా' అని ఒక కవి పాట కూడా రాశారు. రాగం అనే పదానికి 'అను' అనే ఉపసర్గ చేర్చితే 'అనురాగం' అవుతుంది. అనురాగం అంటే అనురక్తి, ప్రేమ, కూర్మి అనే అర్ధాలు వస్తాయి. సరాగం అని మరో మాట ఉంది. ఒద్దిక అనే అర్ధం సరిపోతుంది. రాగం,అనురాగం జంట పదాలు ఒకేసారి ఉపయోగించి వ్రాసిన తెలుగు సినిమా పాటలు వేల సంఖ్యలో లేవు. ఉన్న కొద్ది పాటల్లో కవులు ఎంత సొగసుగా ప్రయోగించారో తెలియాలంటే (చిత్రం – సంగీత దర్శకుడు – గానం - పాట పల్లవి – రాగము అనురాగము ఉన్న పంక్తి) ఇలా చూడాల్సిందే....

**సముద్రాల రాఘవాచార్యులు**

**అనార్కలి** (1955) – ఆదినారాయణ రావు – తాగి తూగేనని తలచెను లోకము – అణచలేరు **అనురాగాల** ఆనందము , సరాగాల **రాగాల** వయ్యారిలా నవ్వుతాను ..నవ్విస్తాను నా రాజును

**భూకైలాస్** (1958) – సుదర్శన్ – ప్రేమలీ విధమా విషాదమే ఫలమా – మన **రాగమేగా అనురాగం** తనువూ మనసూ సొగసే ప్రేమ**రాగం**

**సీతారామ కల్యాణం** (1961) – గాలి పెంచలనరసింహా రావు – పాడవే రాగమయీ వీణా – **రాగములో అనురాగము** కలిపి

**కొసరాజు రాఘవయ్య చౌదరి**

**తోడికోడళ్ళు** (1957) – మాస్టర్ వేణు – ఆడుతు పాడుతు పని చేస్తుంటే – **రాగంలో అనురాగం** కలిపి పాట పాడుతుంటే

**మల్లాది రామకృష్ణ శాస్త్రి**

**జయభేరి** (1959) - పెండ్యాల – **రాగమయీ రావే అనురాగమయీ రావే**

**ఆచార్య ఆత్రేయ**

**ఆదర్శం** (1952) – అశ్వత్థామ – దీనా ఓ భాగ్యహీనా -  ఏల నీకీ **రాగాలాపన అనురాగాలాపన**

**అంతే కావాలి** (1955)- పెండ్యాల – రావోయీ ఇటు రావోయీ - **రాగ జగతి**కి రాజును చేస్తా **అనురాగ జగతికీ** రాజును చేస్తా

**పెళ్లి కానుక**  (1960) – ఎ ఎం రాజా – పులకించని మది పులకించు - **రాగ మందనురాగ మొలికి**  రక్తి నొసగును గానం

**శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం** (1960) – పెండ్యాల – కలగా కమ్మని కలగా – **అనురాగమె** జీవన జీవనముగా ఆనందమె మనకందముగా **రాగ వశమున** మేఘమాలిక మలయపవనుని కలిసి తేలగా

**డాక్టర్ చక్రవర్తి** (1964) – రాజేశ్వరరావు – పాడమని నన్నడగ వలెనా - **రాగమటులే** వుండనీ **అనురాగమటులే** వుండనీ

**మురళీకృష్ణ** (1964) – మాస్టర్ వేణు – మోగునా ఈ వీణ - మూగవోయిన **రాగహీన అనురాగ హీన**

**మూగమనసులు** (1964) – మహదేవన్ – ఈనాటి ఈ బంధమేనాటిదో - **అనురాగము అను రాగమునే** ఆలపించి నిను లాలిస్తా

**సంగీత లక్ష్మి** (1966) – రాజేశ్వరరావు – పాటకు పల్లవి ప్రాణం - **అనురాగాలే** మన **రాగాలు** ,మన రాగాలే మన రాజ్యాలు

**చక్రవాకం** (1974) – మహదేవన్ – వీణలోనా తీగలోనా ఎక్కడున్నది నాదము - **రాగాల** ఆరోహణవరోహణయినది /**అనురాగ** హృదయాల అన్వేషణయినది

**చక్రవాకం** (1974) – మహదేవన్ – వీణలోనా తీగలోనా ఎక్కడున్నది అపశ్రుతి - **రాగమున** ఒక స్వరము మారిన /**అనురాగమున** అపశృతి పలికిన

**అమర దీపం**(1977) – సత్యం – ఏ **రాగమో** ఇది ఏ తాళమో **అనురాగాని** కనువైన శృతి కలిపినామో

**సన్నాయి అప్పన్న**(1980) – జి.కె.వెంకటేష్ – **అనురాగం** దివ్య**రాగం** ఆనందం జీవనాదం

**ప్రియ** (1981)  – చక్రవర్తి – **అనురాగం** పొంగింది నవ**రాగం** సాగింది

**ప్రియ** (1981) – చక్రవర్తి – నా హృదయమా హృదయ ఉదయ రాగమా - **అనురాగ రాగాల** సెరజాణపై

**అభిలాష** (1983) – ఇళయరాజా – ఉరకలై గోదావరి ఉరికె నా ఒడిలోనికి - **అనురాగ రాగాల** సురలోకమే మనదైనది

**కిరాతకుడు** (1986)– ఇళయరాజా – నీ మూగ వీణై మోగేనా - **అనురాగం రాగంగా** అభిమానం గీతంగా నే పాడనా

**వీర ప్రతాప్** (1987) – ఇళయరాజా – చిరు చిరు చిగురుల వగరుల పొగరుల - కొమ్మ కొమ్మలో కోకిలమ్మలు పాడేది ఏమిటే? ఈ కుర్రదాని గుండెలోని **రాగాలనే అనురాగాలనే**

**పింగళి నాగేంద్ర రావు**

**పాతాళభైరవి** (1951) - ఘంటసాల-  కలవరమాయె మదిలో – **అనురాగాలే** ఆలాపనగా మనసున కోయిల కూసే /నాలో యేమొ నవరస **రాగం** పిల్లనగ్రోవి ఊదింది

**మిస్సమ్మ** (1956) – రాజేశ్వరరావు – బృందావనమది అందరిది - **రాగములో అనురాగము**  చిందిన జగమే ఊయల ఊగదటే

**శ్రీశ్రీ**

**మాంగల్య బలం** (1959)-మాస్టర్ వేణు –తెలియని ఆనందం నాలో కలిగినదీ ఉదయం – రోజా పూసే రోజా పూలు ఒలికించినవి నవ**రాగాలు** , పరిచయమైన కోయిల పాటే కురిసే **అనురాగం**

**బొబ్బిలి యుద్ధం** (1964) - రాజేశ్వరరావు – మురిపించే అందాలే అవి నన్నే చెందాలే - **అనురాగాల రాగాలలో** నయగారాల గారాలలో

**ఆరుద్ర**

**బుద్ధిమంతుడు** (1969) – మహదేవన్ – టాటా వీడుకోలు గుడ్ బై ఇంక సెలవు – నే **రాగ**నగరుకే పోతాను **అనురాగ** నగరుకే పోతాను

**ప్రేమలేఖలు** (1977) – సత్యం- ఇది తీయని వెన్నెల రేయి – **అనురాగము** పలికే సరిగమలు /మన తనువులు కలిపే **రాగాలు**

**డా. సి.నారాయణ రెడ్డి**

**పూజా ఫలం** (1964) – రాజేశ్వరరావు –పగలే వెన్నెల జగమే ఊయల – ఈ **అనురాగమే** జీవన **రాగమై**

**అబిమానవంతులు** (1973) **-** కోదండపాణి – ఈ వీణపైన పలికిన **రాగం** నాలోన విరిసిన **అనురాగం**

**జీవిత నౌక** (1977) – మహదేవన్ – వేయిదీపాలు నాలోన వెలిగితే – కోటి రాగాలు ....ఏ **రాగం** ..**అనురాగం**

**దాశరథి**

**డాక్టర్ చక్రవర్తి** (1964)- రాజేశ్వరరావు – నిజం చెప్పవే పిల్లా – **రాగం** భావం నీవే నా **అనురాగ** గీతం నీవే

**ఆత్మీయులు** (1969) – రాజేశ్వరరావు – మదిలో వీణలు మ్రోగె – రాధలోని **అనురాగ**మంతా ......వేణులోలుని **రాగాల** కోసం

**జమిందార్ గారి అమ్మాయి** – జి.కె.వెంకటేష్ – మ్రోగింది వీణ పదే పదే – ఆ దివ్య **రాగం** **అనురాగ**మై పాడిందిలే

**రావూరి సత్యనారాయణ రావు**

**చక్రపాణి** (1954) – భానుమతీ రామకృష్ణ – (సాకీ):**రాగముతో అనురాగముతో** (పల్లవి):మెల్ల మెల్లగా చల్ల చల్లగా రావె నిదుర హాయిగా

**సముద్రాల జూనియర్**

**బ్రతుకు తెరువు** (1953) – ఘంటసాల – అందమె ఆనందం ఆనందమె జీవిత మకరందం – పడమట సంధ్యా రాగం ..కుసుమ పరాగం....మోహన రాగం....**తీయని రాగం....మధురానురాగం**

**బ్రతుకు తెరువు** (1953) - ఘంటసాల – అందమె ఆనందం - **తీయని రాగం....మధురానురాగం**...సరాగం ..అనురాగ యోగం (స్త్రీ గళం)

**కులదైవం** (1960) – మాస్టర్ వేణు - రావే రావే వయ్యారీ ఓ చెలీ – నిజమైతే ఈ **అనురాగం** జీవితమే తీయని **రాగం**

**వీటూరి**

**శ్రీరామకథ** (1968) – కోదండపాణి **- రాగమయం అనురాగ**మయం ఈ జగమే సుందర ప్రేమాలయం

**వడ్డాది**

**ఇలవేల్పు** (1956) – సుసర్ల దక్షిణామూర్తి - పలికిన బంగార మాయెనటే – **రాగములో అనురాగము** చూపుతూ

**జి.కె. మూర్తి**

**కనకదుర్గ పూజామహిమ** (1960) - రాజన్ నాగేంద్ర – జీవనమే పావనం – మన **రాగము** లోన **అనురాగమె** మ్రోగ

**ముద్దుకృష్ణ**

**విమల** (1960) – సుబ్బయ్య నాయుడు – కన్నుల్లో నీ బొమ్మ చూడు **-** **రాగ**మాలికల వీణవీపే **అనురాగము** లేలే జాణవెలే

**దాసరి నారాయణ రావు**

**సీతారాములు** (1980) – సత్యం – తొలి సంజ వేళలో తొలి పొద్దు పొడుపులో – ఆ హృదయం సంధ్యా**రాగం** మేలుకొలిపే **అనురాగం**

**వేటూరి సుందరరామ మూర్తి**

**జీవితంలో వసంతం** (1977) – చక్రవర్తి – నీలగిరి చల్లన నీ ఒడి వెచ్చన – పలికించిన **రాగాలు**...తీయని **అనురాగాలు**

**కల్పన** (1977)– చక్రవర్తి – దిక్కులు చూడకు రామయ్యా – **రాగమే** పలికించు **అనురాగమై** పులకించు

**అల్లరి బుల్లోడు** (1978) – చక్రవర్తి – చుక్కల తోటలో ఎక్కడున్నావో – విరిసిన మల్లిక నా **రాగమాలిక** ...కొసరింది కోరిక **అనురాగ** గీతిక

**పంతులమ్మ**(1978) – రాజన్ నాగేంద్ర - మానసవీణ మధుగీతం – ఏ **రాగమో** ఏమో మన **అనురాగం**

**రావణుడే రాముడైతే** (1979) – జి.కె. వెంకటేష్ - రవివర్మకు అందని ఒకే ఒక అందానివో- ఏ **రాగమో** తీగదాటి ....**అనురాగ** యోగాలై నీ పాటలే పాడనీ

**ఏడంతుస్తుల మేడ** (1980)- చక్రవర్తి - కొమ్మలోని కోయిలమ్మా కొండమల్లె పూలరెమ్మ – ఆ **రాగం** శృతి కలవాలి **అనురాగం** జత కలపాలి

**పార్వతీ పరమేశ్వరులు** (1981)– సత్యం – నా జీవన వేణుపై నర్తించు – ఏ **రాగమెత్తునో** ...**అనురాగ**మాలాపము సేయు వేళ

**రాగదీపం** (1982)– చక్రవర్తి – కుంకుమ పూసిన ఆకాశంలో – కుంకుమ కోరిన **అనురాగం**లో ఉదయ సంధ్యా **రాగాలు**

**నాలుగు స్తంభాలాట** (1982)– రాజన్ నాగేంద్ర – **రాగమో అనురాగమో** గీతమో సంగీతమో

**మరణ మృదంగం** (1988) – ఇళయరాజా - కరిగిపోయాను కర్పూర వీణలా – నీ తీగ వణికిపోతున్నా **రాగాలు** దోచుకుంటున్నా / **అనురాగాలనే** బంధాలనే పండించుకో మరీ తపించగా

**సీతారామయ్య గారి మనవరాలు** (1991) – కీరవాణి – పూసింది పూసింది పున్నాగ – అనుకోని **రాగమే అనురాగ** దీపమై

**బొంబాయి ప్రియుడు** - కీరవాణి - చేతిలోన చెయ్యేసి చెప్పేయవా – చేయి కలిపిన చెలిమే **అనురాగం** ...రకానికో **రాగమై** రచించనీ

**రసరాజు**

**దొంగ పోలీస్** (1992) – బప్పీ లహరి – ఆ పూల రంగు నీ చీర చెంగు –నే పాడుకుంటానులే **రాగాల** లోగిళ్ళలో **అనురాగాల** వాకిళ్ళలో

**సరాగం –అనురాగం**

**సముద్రాల సీనియర్** :

**పాండవ వనవాసము** (1965) – హిమగిరి సొగసులు మురిపించును మనసులు – సురవరులు **సరాగాల** చెలుల కలసి సొలసే **అనురాగ**సీమ

**ఆరుద్ర**:

**ప్రతిజ్ఞా పాలన** (1965) – మాస్టర్ వేణు – రామచిలుక తెలుపవే ప్రేమ ఏమిటో – **అనురాగమో సరాగమో** అదేమి లోకమో

**వేటూరి సుందరరామ మూర్తి** :

**దేవదాసు మళ్ళీ పుట్టాడు** (1978) – రాజేశ్వరరావు - దోసిట సిరిసిరి మల్లెలతో – కడలి నది **సరాగాలే** కలిసే మన **అనురాగాలు**

**సరాగం- రాగం**

**పింగళి నాగేంద్ర రావు** :

**పాతాళభైరవి** (1951) - ఘంటసాల - తీయని ఊహలు హాయిని గొలిపే వసంత గానమె హాయీ – గిలిగింతలు చెరలాడి చిరుగాలి **సరాగము** చేయగా / క్రొత్త**రాగము**న కుహూ కుహూమని మత్తిలి కోయిల కూయగా

**సముద్రాల జూనియర్** :

**పెళ్లి సందడి** (1959) – ఘంటసాల - ఝుమకు ఝుమకు తారా – **రాగాలు సరాగాలు** ఏనాటికి /ఇలా సాగిపోయేనా ముమ్మాటికి

**శాంతి నివాసం** (1960)- ఘంటసాల – **రాగాలా సరాగాలా** హాసాలా విలాసాలా ..సాగే సంసారం ..సుఖ జీవన సారం